డబల్ బెనిఫిట్‌తో



# సింగిల్ పేజీ కథలు

## చెప్పు దెబ్బ


చిక్కా సత్యనారాయణ

హ్యాండ్‌లూమ్ వీవర్స్ సొసైటీ,
తూర్పుపాలెం,
మల్కిపురం మండలం—533 244


తమ అభిమాన హీరో సినిమా రిలీజ్ అయిందని ఆఫీసుకు సెలవు పెట్టి థియేటర్ దగ్గరకు వచ్చాడు గిరీశం.

థియటర్ దగ్గర ఆ రోజు మగవాళ్ళకంటే ఆడవాళ్ళు ఎక్కువగా ఉన్నారు.

ఆడవాళ్ళకు దాష్ ఇవ్వడమే, థియేటర్లో ఆడవాళ్ళ జడను పట్టి లాగడము బయట నుండి లోపలికి వెళ్ళేటప్పుడు కావాలని ఆడవాళ్ళ కాళ్ళను త్రొక్కడములాటి చేష్టలతో ఆడవాళ్ళను ఏడ్పించి, ఆనందించే గిరీశంకు ఆడవాళ్ళు ఎక్కువగా రావడము లక్కీగా తోచింది.

బుకింగ్ క్యూలో నిలుచొని టిక్కెట్టు సంపాదించేసరికి సినిమాలో హీరో ఒక చిన్న ఫైటు చేసినట్టుగా ఫీలయ్యాడు తను.

థియేటరులోనికి దూరబడ్డాడు. అప్పటికే సినిమా మొదలయింది.

ఎలాగో ఒక సీటు సంపాదించాడు గిరీశం.

తనకు ముందు సీట్లో తప్ప, తన వరసలో గాని, తన వెనక వరసలోగాని ఆడవాళ్ళు లేరని గమనించాడు.

ముందుసీటులోని ఒక ఆమె జడను పట్టిలాగి, తనుకావట్లు సినిమా చూడసాగాడు.

ఆమె ఏం గొడవ చేయకపోవడంతో ఇంకొంచెం ధైర్యం చేసి తన కాళ్ళతో ఆమె కాళ్ళను తన్ని వెనక్కి తీసేసుకున్నాడు. ఈసారి కూడా గొణగలేదు.

అంతే గిరీశం ఒక్కసారిగా ఎక్కడలేని ధైర్యం తెచ్చుకుని ఆమె భుజంపై చేయివేశాడు.

అంతే ముందు సీట్లోని ఆవిడ తన కాలి చెప్పును ధరించిన చేతితో గిరీశం చెంప ఫెళ్ మనిపించేలా కొట్టింది.

తిరిగి తిరిగి సాయంత్రానికల్లా ఇంటికి చేరుకున్నాడు.

అతన్ని చూడగానే అతని భార్య సంతోషంతో అతని దగ్గరకు వచ్చి.

"ఏమండీ! ఈవాళ సినిమాకి వెళితే ఎవడో పోకిరి వెధవ నా జడ పట్టిలాగి కాలితో తన్ని భుజంపై చేయికూడా వేశాడు. కాలి చెప్పు తీసుకొని వాడి చెంపపగలకొట్టాను. దెబ్బతో వాడు పారిపోయాడు" అని చెబుతున్న భార్యను చూసి అవాక్కయ్యాడు పాపం గిరీశం!

*

## దోపిడి


పి. శ్రీనివాస్

ఇం.నెం. 11-25-305,
కొత్తవాడ,
వరంగల్ — 506 012.


సుబ్బారావుకి కాలు ఒక్కచోట నిలవడం లేదు.

మొఖమంతా చెమట పట్టింది.

గుండెలో దడ ప్రారంభమైంది ఆ వార్త తెలిసినప్పటినుండి.

—ఊర్కే అలా గాభర పడితే ఎలా? ధైర్యంగా ఉండండి" అంది సుబ్బారావు భార్య.

సుబ్బారావు ఒక గవర్నమెంట్ ఆఫీసులో పని చేస్తున్నాడు. పోయిన సంవత్సరమే పెద్దకూతురు పెళ్ళి యాభై వేలిచ్చి చేశాడు.

గుమస్తా ఉద్యోగం చేసే సుబ్బారావుకి ఆ పెళ్ళికయిన ఖర్చు తలకుమించిందే. దాని తాలుకూ అప్పులు ఇంకా మూలుగుతూనే ఉన్నాయి. మరి లిగే నక్కమీద తాటికాయలా ప్రస్తుత ఉపద్రవం ముంచుకొచ్చింది.

గత రెండు మూడు రోజుల్లో చుట్టుప్రక్కల ఇళ్ళలో విరివిగా దోపిడీలు జరిగాయి.

విచిత్రం ఏంటంటే ప్రతీవారూ అంతకు మునుపు రెండు మూడుసార్లు దోచుకోబడ్డవారే.

పోలీసులు కూడా ఈ విషయంలో ఏమీ చేయలేమని తేల్చేసారు. పండగ సీజన్లలో మరీ విజృంభిస్తారు ఈ దోపిడీ ముఠా.

ఇక ఇవ్వాలో రేపో తనకూ ఆ పరిస్థితి తప్పదని తెలిసి సన్నగా వణుకు ప్రారంభమైంది సుబ్బారావుకి.

"ఈ పండగ వరకు మన ఇంటికి తాళం వేసి ఎక్కడైనా వెళ్ళొస్తేనో" అడిగింది భార్య.

"ఛీ... భయపడి పారిపోయామనుకుంటారు" అన్నాడు సుబ్బారావు.

"చూద్దాం ఏం జరుగుతుందో... అంతా ఆ భగవంతుని దయ" అన్నాడు సుబ్బారావు నిట్టూరుస్తూ.

"పోయినసారే ఉన్నదంతా దోచుకుపోయారుగా... ఇంకా ఏం మిగిలిందనీ మళ్ళీ ఎగబడుతున్నారు?" బాధగా అంది సుబ్బారావు భార్య.

ఈ విషయం గూర్చి ఇలా ఆలోచిస్తూ కూర్చున్న వారికి బయట ఆటో శబ్దం వినిపించింది.

సుబ్బారావు గుండె గుభేల్‌మంది.

జేబులో ఆవార్త ఉన్న ఉత్తరం తీసి చూశాడు. అందులో 'ఇవ్వాలో రేపో వస్తాం' అని ఉంది.

వారే వా ఇళ్ళు గుల్ల చేయడానికి వచ్చినట్టున్నారు అనుకుంటూ గుమ్మం దగ్గరకి వెళ్ళి చూసి నోటమాట రాక అలా చూస్తుండి పోయాడు.

'ఇక తనింట్లో పెద్ద దోపిడీ జరగనుంది' అనుకున్నాడు బాధగా కూతుర్తోపాటుగా ఆటో దిగి లోనికి వస్తున్న 'అల్లుణ్ణి' భయంగా చూస్తూ— సుబ్బారావ్ మామగారు!

*

## క్వాలిఫికేషన్


టి.ఎస్.బాబూరావు

మైనో,
క్యారేజ్ రిపేర్‌షాప్,
తిరుపతి— 517 506


అక్కడ ఓ ప్రభుత్వ ఉద్యోగానికి ఇంటర్వ్యూ జరుగుతూ ఉంది.

అభ్యర్థుల సర్టిఫికెట్లు ఒక రూములో తనిఖీచేసి, తిరిగి ఇంకొక రూములోనికి పంపుతున్నారు.

ఆ రూము ఒక పెద్ద హాలులో వుంది. దానికి మూలలో 'మేనేజరు' అని బోర్డు ఉండే రూములో ఇంటర్వ్యూ జరుగుతూ ఉంది.

"సూర్యం" అంటూ మొదటి అభ్యర్థిని ప్యూను లోపలికి పిలిచాడు.

సూర్యం 'ఆ ఉద్యోగం కొట్టేస్తున్నట్లు అందరికళ్ళు ఈర్ష్యగా చూశాయి.

లోపలికి వచ్చు ముఖంతో వెళ్ళిన సూర్యం ముఖం వేలాడేసుకుని బయటికి వచ్చాడు.

అతని ముఖం చూస్తూనే అందరికీ

ఈ పేజీల్లో కథ ప్రచురిస్తే చాలు. మీకు కథలు రాయడం వచ్చేసినట్టే! అంటే రచయితగా, రచయిత్రి సోపానమనుకోండి. రచయిత(త్రు)లకు రెమ్యునరేషన్‌తోపాటు ఆంధ్రభూమి ప్రశంసాపత్రం ప్రత్యేకం మీ రైటింగ్‌లో ఒక పేజీ మాత్రమే వుండాలి.